GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 24-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాలి

- అమరవీరుల రక్తంతో ఏర్పడిన జెండా ఎర్రజెండా
- త్యాగాల వారసత్వం కమ్యూనిస్టులదే
- భగత్ సింగ్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో యువత పాల్గొనాలి
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు



8లో

## ఎక్స్‌పైరీ సరుకులతో చిన్నారుల ప్రాణాలతో చెలగాటం..!

ప్రజల ఆరోగ్యానికి పెద్ద ముప్పు






ఈరోజు లాభం కోసం రేపటి ప్రాణాలతో చెలగాటం!

ఎక్స్‌పైరీ తేదీ 22/03/26

7లో

- వ్యాపారుల నిర్లక్ష్యం.. పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- ఎక్స్‌పైరీ అయినా విక్రయాలే.. అధికారుల తనిఖీలు ఎక్కడ?
- లాభాలే లక్ష్యమా.. చిన్నారుల ఆరోగ్యం పట్టదా?
- గడువు ముగిసిన ఫుడ్స్ తినడం వల్ల వాంతులు, విరేచనాలు, ఫుడ్ పాయిజన్, ప్రాణాపాయం వరకు జరిగే ప్రమాదం

ఫోటోలో కనిపిస్తున్నట్లు TOP RAMEN FIERY CHILLI ప్యాకెట్‌పై EXPIRY DATE 22/03/26 గా ఉంది. గడువు ముగిసిన సరుకులను పిల్లలకు విక్రయించడం చట్టరీత్యా నేరం. ఇది ప్రజారోగ్యానికి ముప్పు.

FSSAI చట్టం ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం

### ఇలాంటి వ్యాపారులపై చర్యలు ఎప్పుడు?

ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.
చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడటం మన అందరి బాధ్యత!

ప్రజల ఆరోగ్యం మాకు ముఖ్యం

## 25 నుంచి 'వైరా'లో టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల యాత్రకు విశేష స్పందన
- పాలేరు నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు
- 27, 29 తేదీల్లో సత్తుపల్లి, మధిరలో పాదయాత్ర
- షెడ్యూల్ విడుదల చేసిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి

8లో



## రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం

3లో



# 25 నుంచి 'వైరా'లో టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ – హెచ్ 2843 ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన పాదయాత్ర కు పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టినందుకు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అక్కడి జర్నలిస్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా ఈనెల 25న వైరా, 27న సత్తుపల్లి, 29న మధిర నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఖమ్మంలోని ఇందిరానగర్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ, పాదయాత్ర సభ్యుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర అటు ప్రభుత్వాలకు కానీ, ఇటు ఏ రాజకీయ పార్టీలకు కానీ వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. ఇది కేవలం ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు లో అమర జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఆ స్ఫూర్తితో మిగతా నియోజకవర్గాల్లోనూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి పాదయాత్రకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే ఆయా పార్టీలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల షెడ్యూల్...**

ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో యాత్ర ముగిసిన నేపథ్యంలో తదుపరి కొనసాగే వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల పాదయాత్ర షెడ్యూల్ ను జిల్లా కమిటీ విడుదల చేసింది. 25వ తేదీ వైరా నియోకార్గంలోని కారేపల్లి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి నేరుగా కామేపల్లి, ఏన్కూరు, వైరా మండల కేంద్రాల మీదుగా కొనసాగి కొనిజర్లలో ఆరోజు పాదయాత్ర ముగుస్తుందన్నారు. 27న సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో పాదయాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఆరోజు ఉదయం 9 గంటలకు తల్లాడ మండల కేంద్రంలో ప్రారంభమయ్యే పాదయాత్ర కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి మీదుగా వేంసూరు మండల కేంద్రంలో ముగుస్తుందన్నారు. 29న మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మధిర, బోనకల్, చింతకాని, మండల కేంద్రాల మీదుగా యాత్ర సాగి ముదిగొండ లో ముగుస్తుందని వివరించారు. ఖమ్మం నియోజకవర్గం లో పాదయాత్ర తేదీని త్వరలో వెల్లడిస్తామన్నారు. ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే పాదయాత్రను జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కమిటీ చేపట్టే యాత్రకు యూనియన్ రాష్ట్ర నాయకులు సైతం తరలివచ్చి ఈ యాత్రను ముందుకు తీసుకువెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ, టీబీజేఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, స్టేట్ ఈసీ మెంబర్ టివిఎస్ చక్రవర్తి, కౌన్సిల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు దగ్గుబాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, పవన్ కుమార్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో దొంగలకే దొంగలు

చండూరు, ఆగస్టు 23: రాత్రికి రాత్రి ధాన్యం నిల్వలు మాయమైన సంఘటన చండూరులో చోటు చేసుకుంది. చండూరు వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంలో ధాన్యం గోల్‌మాల్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతుల నుంచి సేకరించి గోదాంలో నిల్వ చేసిన సుమారు రూ.23 లక్షల విలువగల 850 క్వింటాళ్ల ధాన్యం గుట్టుచప్పుడు కాకుండా రాత్రికిరాత్రి తరలించుకుపోయిన సంఘటన చండూరు మండలం, మున్సిపాలిటీలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో ధాన్యాన్ని అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపారితో పాటు అతడిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మార్కెట్ యార్డులోని గోదాంను మిల్లరు తెలుకుంట్ల శ్రీనివాస్‌కు ధాన్యం నిల్వల కోసం కేటాయించినట్లు తెలుస్తోంది. గోదాంలో భారీగా ధాన్యం నిల్వ ఉన్న విషయాన్ని గమనించిన చిరుధాన్యాల వ్యాపారి నాగిళ్ల ఆంజనేయులు నకిలీ తాళం చెవి తయారు చేయించి గోదాంను తెరిచినట్లు ఆరోపణలున్నాయి. అనంతరం రాత్రివేళల్లో లారీలను తీసుకొచ్చి ధాన్యాన్ని దశలవారీగా తరలించి సూర్యాపేట తదితర ప్రాంతాల్లో విక్రయించినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. లారీల ద్వారా ధాన్యం తరలిస్తున్న విషయాన్ని మార్కెట్ పక్కన ఉన్న ఒక వ్యక్తి గమనించి కొందరు రాజకీయ నాయకులకు ఇట్టి విషయాన్ని తెలియజేయగా వారు వచ్చి వ్యాపారిని బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ విషయం పోలీసులకు, అధికారులకు చెబుతామంటూ ఇప్పటికిప్పుడు మాకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా చేసేదేమీలేక వ్యాపారి తన వద్ద ఉన్న బంగారాన్ని వారికి ఇచ్చి.. మళ్లీ ఉదయం ఆ బంగారం తీసుకొని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి నగదు సమకూర్చి వారికి చెల్లించినట్లు తెలుస్తోంది. ఈ నగదు పంపకాల్లో ముఠా సభ్యుల మధ్య విభేదాలు రావడంతో ధాన్యం దొంగతనం వెలుగులోకి వచ్చిందని స్థానికులు అంటున్నారు. తన గోదాంలో ధాన్యం పోయినట్లు తెలుకుంట్ల శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ధాన్యం తరలించినట్లు ఆరోపణలు ఎదురుకుంటున్న వ్యాపారితో పాటు బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలుకు పాల్పడిన ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

**అధికారుల పర్యవేక్షణ కరువు**

ఈ ఘటనతో మార్కెట్ యార్డు భద్రత, గోదాం పర్యవేక్షణపై తీవ్ర ప్రశ్నలు, విమర్శలు తలెత్తుతున్నాయి. సుమారు నెల రోజుల నుంచి రాత్రివేళల్లో లారీల రాకపోకలు సాగుతూ ధాన్యాన్ని దొంగతనంగా తరలించుకుపోతుంటే సెక్యూరిటీ సిబ్బంది, మార్కెట్ కమిటీ, అధికారులు మొద్దునిద్ర పోతున్నారా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గేటు తాళాలు ఎవరి అధీనంలో ఉన్నాయి? గోదాం పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలు పని చేస్తున్నాయా? లారీల రాకపోకలకు సంబంధించిన ఎంట్రీ రిజిస్టర్లు నిర్వహించారా? అని అనేక ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం మార్కెట్ నుంచి తరలిపోతున్నా మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, సంబంధిత అధికారులకు ఈ విషయం తెలియకుండా ఉండటంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక మరెవరైనా బడా రాజకీయ నాయకుల పాత్ర ఏమైనా ఉందా? ధాన్యం తరలించడానికి సహకరించిన వారెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. మార్కెట్ యార్డులో రైతుల ధాన్యానికి భద్రత కల్పించాల్సిన పాలక వర్గం, అధికారులు వారితో చేతులు కలిపారా? అనే విషయాన్ని పోలీసులు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.



# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య దారుణం

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**కొండమల్లేపల్లి, ఆగస్టు 23:** మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటన అత్యంత దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రూపారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులపై తరుచూ జరుగుతున్న దాడులు చూస్తుంటే భవిష్యత్‌లో చదువు చెప్పేందుకు ఉపాధ్యాయులు జంకుతారన్నారు. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థుల తప్పిదాలకు పేరెంట్స్‌ను కూడా బాధ్యులను చేయాల్సిందేనన్నారు. పిల్లలను పాఠశాలల్లో దండించక, తల్లిదండ్రులు పట్టించుకోకపోతే ఎలా తయారవుతారో చెప్పడానికి కొండమల్లేపల్లి ఘటన నిదర్శనమన్నారు. పాఠశాల స్థాయిలో దండించకపోతే రేపు మీ పిల్లలు కటకటాల్లో దండించబడతారన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు రమావత్ రమేశ్ నాయక్, నాయినీ మాదవరెడ్డి, చేనగోని శివగౌడ్, రమావత్ కళ్యాణ్‌నాయక్, కందికంటి విజయ్‌కుమార్, అంజినేయులు, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# భారీ వర్షం

సిటీబ్యూరో: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆదివారం గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మల్కాజిగిరిలోని వినాయక్‌నగర్‌లో అత్యధికంగా 5.20సెం.మీలు, అమీన్‌పూర్‌లోని కిస్టారెడ్డిపేటలో 2.38 సెం.మీలు, కీసరలో 2.15 , శంషాబాద్ విమానాశ్రయం ప్రాంతంలో 1.88, కొంగరకలాన్‌లో 1.65, సుల్తాన్‌పూర్, పటాన్‌చెరులో 1.60, ఆర్‌సీ పురంలో 1.58 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో మరో రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 27.9 డిగ్రీలు, కనిష్ఠం 23.0డిగ్రీలు, గాలిలో తేమ 96శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.





## సూరజ్ నగర్ ఫేస్ -3 నూతన కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్ :** సూరజ్ నగర్ కాలనీ ఫేస్ -3 నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షుడు తెలగమల్ల కృష్ణ, ఉపాధ్యక్షులు గుండాల రమేష్ గౌడ్, డి. నర్సింహా, సెక్రటరీ యూ. రాజశేఖర్ యాదవ్, జాయింట్ సెక్రటరీ సి.హెచ్. జగన్, ట్రెజరర్ పి. రామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారంతో పనిచేస్తానని చెప్పారు. కాలనీలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి సహకారంతో సూరజ్ నగర్ ఫేస్-3ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తనను ఎన్నుకున్న కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షుడు కృష్ణతో పాటు నూతన కమిటీ సభ్యులందరితో సమన్వయంతో పనిచేస్తూ కాలనీ అభివృద్ధే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరి సూచనలు, సహకారంతో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు కాలనీ వాసులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు.

## భూ ఆక్రమణపై రెవెన్యూ అధికారుల సర్వే..



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామ దళిత కుటుంబానికి చెందిన కోడి రాములు కు మునుగోడు గ్రామ పంచాయతీ లోని మంగదొడ్ల గూడెంలో ప్రభుత్వ ఉత్తర్వుల 5927 /96 ప్రకారం సర్వే నంబర్ 623 లో రెండు ఎకరాల వ్యవసాయ భూమిని లావుని పట్టాగ కేటాయించింది..కోడి రాములు జీవనోపాధి కొరకు ముంబయి వెళ్లడంతో కొంత మంది వ్యక్తులు ఎకరం భూమిలో హద్దు రాళ్ళు పాతారని,వెంటనే సర్వే చేసి మా భూమి మాకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేయడంతో..పై అధికారుల ఆదేశాలతో తహాశీల్దార్ నరేష్ రెవెన్యూ సిబ్బందితో భూమిని సర్వే చేసి రికార్డులను పరిశీలించారు.సర్వే చేస్తున్న క్రమంలో మంగదొడ్లగూడెం వ్యక్తులు కొంత ఘర్షణకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులు పై ఉన్నత అధికారులకు వివరాలను తీసుకెళ్తమని తెలిపారు..ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..అధికారులు దళితులమయిన మాకు న్యాయం చేయాలని బాధితుడు రాములు కోరారు.

## వర్షాల కోసం చిన్నారులతో..పూజలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మండల పరిధిలో చల్మెడ గ్రామంలో గ్రామస్తులు వర్షాలు కురవాలని యాదవులు



చిన్నారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు..సర్పంచ్ బండమీది యాదయ్య,ఉప సర్పంచ్ అవిశెట్టి మల్లేష్,వార్డు సభ్యులు,గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం.

### 86 బస్తాల ప్రభుత్వ సన్నబియ్యం పట్టివేత

**ఘట్కేసర్(క్రైమ్ మిర్రర్):** పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సన్నబియ్యాన్ని, అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న బియ్యం మాఫియాపై, సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ ఉద్దేశాన్ని పక్కదారి పట్టిస్తూ ప్రజలకు పంపిణీ చేయాల్సిన, రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి అక్రమంగా విక్రయిస్తున్న వారిపై, అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వరుసగా దాడులు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్‌పై భారీగా రేషన్ సన్నబియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. సివిల్ సప్లైస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సి. శశిధర్ రాజు ఆదేశాల మేరకు, ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్లు పి. శ్రీశైలం, ప్రభాకర్ తదితరులతో కూడిన బృందం, ఆదివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్‌పై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా, వేగంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, (టీఎస్ 08 యూజీ 4980)ను గుర్తించిన అధికారులు వెంటనే ఆపి తనిఖీ చేశారు. వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా అందులో పెద్ద మొత్తంలో సన్నబియ్యం బస్తాలు కనిపించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. బస్తాలను పరిశీలించగా అవి పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేయాల్సిన రేషన్ సన్నబియ్యంగా గుర్తించారు. మొత్తం 86 బస్తాల సన్నబియ్యం వాహనంలో ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ప్రభుత్వ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు చేరాల్సిన, బియ్యం ఇలా అక్రమంగా తరలిపోతుండటంపై అధికారులు తీవ్రంగా స్పందించారు. వాహన డ్రైవర్ భూక్య సంతోష్‌ను అదుపులోకి తీసుకుని అధికారులు విచారించారు. ప్రాథమిక విచారణలో తాను దాదాపు రెండు నెలలుగా, రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపినట్లు సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించారు. దీనితో ఈ అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా? బియ్యం ఎక్కడి నుంచి సేకరిస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఎవరికి విక్రయిస్తున్నారు? అనే కోణాల్లో పోలీసులు, సివిల్ సప్లై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పట్టుబడిన 86 బస్తాల సన్నబియ్యాన్ని, అక్రమ రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని, స్వాధీనం చేసుకున్న అధికారులు తదుపరి విచారణ నిమిత్తం డ్రైవర్ భూక్య సంతోష్‌ను ఘట్‌కేసర్ పోలీసులకు అప్పగించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ వ్యవహారంలో కేవలం డ్రైవర్ పాత్ర మాత్రమేనా, లేక దీని వెనుక పెద్దస్థాయిలో పనిచేస్తున్న ముఠా ఉందా అనే అంశంపైనా దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పేద ప్రజలకు ఉచితంగా అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు తక్కువ ధరకు సేకరించి, ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు ఆర్జిస్తున్నారని




అధికారులు తెలిపారు. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకం అసలు లక్ష్యం దెబ్బతినడంతో పాటు, అర్హులైన పేద కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం పక్కదారి పట్టకుండా, నిరంతరం నిఘా కొనసాగిస్తామని సివిల్ సప్లై ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే, సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వానికి చెందిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ప్రధాన రహదారులు, ఔటర్ రింగ్ రోడ్డు మార్గాలు, సరిహద్దు ప్రాంతాలు, అనుమానాస్పద గోదాములు, రవాణా వాహనాలపై నిఘా పెంచారు. ఈ క్రమంలోనే తెల్లవారుజామున నిర్వహించిన తనిఖీల్లో 86 బస్తాల సన్నబియ్యం పట్టుబడటం ఈ దందా ఏ రేంజ్ లో నడుస్తుందని అంచనా వెయ్యవచ్చు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి, మొత్తం నెట్‌వర్క్‌ను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు మరోసారి స్పష్టం చేశారు. అక్రమ రేషన్ బియ్యం రవాణాదారులపై ఉక్కుపాదం కొనసాగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను దోచుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ రేషన్ బియ్యం పక్కదారి, అక్రమ రవాణాపై ప్రత్యేక చట్టాలు వస్తే, ఇలాంటి దందాలకు అడ్డుకట్ట వేయవచ్చని అనుభవజ్ఞులు అంటున్నారు.

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా -మేఘావత్ రెడ్యా నాయక్

### అవకాశం కల్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు

**సంస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:-** జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించినందుకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మేఘావత్ రెడ్యా నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు సక్రమంగా అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరును కమిటీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పనిచేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించడంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు శ్రేయోభిలాషులందరికీ మేఘావత్ రెడ్యా నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆపదలో ఆదుకున్న ఆపన్నహస్తం.. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**రాములు కుటుంబానికి అండగా ఉంటాం.. మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ భరోసా**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న దేరంగుల రాములు కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు, స్థానిక నాయకులు అండగా నిలిచారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేరంగుల రాములు అనారోగ్యంతో బాధపడుతూ అకాల మృతి చెందారు. ఆయన మృతిచెందిన విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే రాములు నివాసానికి చేరుకున్న వారు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి భార్య, పిల్లలను ఓదార్చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "రాములు అకాల మరణం అత్యంత బాధాకరం. కుటుంబ పెద్దను కోల్పోయిన ఈ కుటుంబం ఒంటరిగా మిగలకుండా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాం. ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలా అండగా



నిలుస్తాం" అని తెలిపారు. అనంతరం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు తరఫున జర్పుల దశరథ్ నాయక్ రూ.5,000, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5,000 చొప్పున మొత్తం రూ.10,000 తక్షణ ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబం వద్దకు స్వయంగా చేరుకుని పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియ రమేష్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, వార్డు సభ్యుడు గణేష్ గౌడ్, నాయకులు మంగళపల్లి నరసింహ, శీను, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జననాయకుడి జన్మదిన వేడుకలు..!!

- **అంబటిపల్లిలో ఎర్రవెల్లి విలాస్‌రావు జన్మదిన వేడుకలు**
- **కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**
- **ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్ష**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్‌రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విలాస్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**కార్యకర్తల మధ్య కేక్ కట్..**

జన్మదిన వేడుకల సందర్భంగా ఎర్రవెల్లి విలాస్‌రావు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విలాస్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా అంబటిపల్లి గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు, కార్యకర్తల హర్షధ్వానాలు, శుభాకాంక్షలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. పార్టీ శ్రేణులు ఒకరినొకరు అభినందించుకుంటూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

**ప్రజలతో మమేకమై.. కార్యకర్తలకు అండగా**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎర్రవెల్లి విలాస్‌రావు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించడంతో పాటు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం, పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం విలాస్‌రావు ప్రత్యేకతగా నాయకులు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా నిలుస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.



**నాయకుడిపై అభిమానాన్ని చాటుకున్న శ్రేణులు**

విలాస్‌రావు జన్మదిన వేడుకలకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరు కావడం ఆయనపై ఉన్న అభిమానానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలతో సన్నిహితంగా మెలుగుతూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎర్రవెల్లి విలాస్‌రావు భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు.

**ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష**

జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎర్రవెల్లి విలాస్‌రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎర్రవెల్లి విలాస్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సేవలో ముందుండే నాయకుడికి.. అభిమానుల ఆత్మీయ అభినందనలు : తులసి నగేష్



# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**ఖానాపూర్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్‌లతో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ఖానాపూర్ గ్రామం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లోని దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల ఐక్యత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్, ఆలయ నిర్మాణ దాత గోకికార్ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ యాట గీత నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బొజ్జ వెంకట్రామ్ రెడ్డి, నరసింహ, మాజీ ఎంపీటీసీ గణేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవా సమాజం జిల్లా కమిటీలో హత్నూరకు ప్రాతినిధ్యం

**హత్నూరకు చెందిన ఇద్దరు గురుస్వాములకు జిల్లా కమిటీలో చోటు**

**త్వరలో హత్నూర మండల కమిటీ ఏర్పాటు చేస్తాం**

**సామాజిక, ధార్మిక సేవలకు ప్రాధాన్యం**

**ఇద్దరు గురుస్వాములు గణేష్, ఆంజనేయులు గౌడ్‌లకు ఘన సత్కారం**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 23:** శబరిమల అయ్యప్ప సేవా సమాజం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో హత్నూర మండలానికి చెందిన ఇద్దరు గురుస్వాములకు చోటు లభించింది. హత్నూర గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన గణేష్ గురుస్వాములను జిల్లా కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు సుధాకర్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు నియామక పత్రాలు అందజేసి, శాలువా, మెమెంటోలతో సత్కరించారు. జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు గణేష్, ఆంజనేయులు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో హత్నూర మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని వారు వెల్లడించారు. అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో సామాజిక, ధార్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



## పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్, బీడీఎల్ చౌరస్తా వద్ద పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్ర మౌళి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు గణేష్, ఆనంద్, అశోక్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చేకూర్తి గోపాల్ రెడ్డి, పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో బీడీఎల్ చౌరస్తా పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

## రామచంద్రాపురంలో ఘనంగా ఓనం వేడుకలు

**విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్‌చెరు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 23:** పటాన్‌చెరు నియోజకవర్గం విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలకు నిలయమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్.ఎన్. గార్డెన్స్‌లో కేరళ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం పండుగ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మినీ ఇండియాగా పేరుగాంచిన పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా అందరి పండుగలను, ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని స్పష్టం చేశారు. ?ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, మెట్టు కుమార్ యాదవ్, పరమేష్ యాదవ్, విశాల్‌తో పాటు కేరళ సంఘం ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నిధుల సాధనకై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ఏకమై కదులుదాం

**జిల్లాలో ఉన్న నీటి సమస్య పరిష్కారంకై ఈనెల 31న నిర్వహిస్తున్న మహాధర్నాకు వేలాదిగా తరలి రండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపు**



**భువనగిరి, క్రైమ్ మిర్రర్:-** జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, కాల్వలు పూర్తి కోసం ప్రభుత్వం నుండి నిధుల సాధనకై రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ఏకమై ఈనెల 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాద్ వరకు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో అడుగులో అడుగు వేసి ఏకమై కదులుదామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయాలని గోడపత్రిక (వాల్ పోస్టర్స్) ను సీపీఎం నాయకులతో రైతులతో కలిపి నర్సింహ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ నిర్వసితులకు వెంటనే పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించి ప్రాజెక్టు పెండింగ్ పనులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గంధమల్లా రిజర్వాయర్ పనులకు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని, శివన్నగూడెం (చర్లగూడెం) రిజర్వాయర్ భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనకు ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తూ నిధులు విడుదల చేయాలని అన్నారు. బునాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు నిధుల కొరత నివారించి నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల అనుసంధానంకై జిల్లా డిపిఆర్ ప్రకటించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఆలేరు, గుండాల ప్రాంతానికి నీరందించే అశ్వరాయపల్లి, నవాబుపేట రిజర్వాయర్ పరిధిలో ఆటంకాలను తొలగించి తక్షణం నీరందించాలని ప్రభుత్వాన్నికి సూచించారు. పురాతనమైన ఆసిఫ్ నహర్, బృందావన్ కాల్వలు పునరుద్ధరించేందుకు తగిన నిధులు విడుదల చేయాలని సూచించారు. శామీర్ పేట చెర్వును రిజర్వాయర్ చేస్తూ గోదావరి జలాలను మల్లించడం ద్వారా ద్వారా బొమ్మలరామారం, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి మండలాలకు సాగు, త్రాగు నీరందించాలని, మూసీ జల కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని అందుకు తగిన ప్రణాళిక రూపొందించి నిధులు విడుదల చేయాలని కోరారు. వడపర్తి కత్వలోకి నీరందించే బస్వాపూర్ రిజర్వాయర్ కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న పాదయాత్రలో, మహాధర్నాలు అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేశం, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ , గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , సిపిఎం గ్రామ నాయకులు , రైతులు పిట్టల వెంకటేష్ , బొల్లెపల్లి కిషన్ , పరమేష్ , ప్రవీణ్ , గంగదారి భాను , గణేష్ , వరి కొప్పుల రమేష్ , గునుగుంట్ల బాలయ్య , గురుజాల రమేష్ , శ్రీరాం వీరయ్య , మహేందరు , సత్తయ్య , నరేష్ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడంగల్ ప్రభుత్వ హాస్పిటల్, హాస్టల్ , దేవాలయంలలో దోబీ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి : రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక



**బట్టలు ఉతికే కాంట్రాక్టు రజకులకే ఇవ్వాలి : జిల్లా యూత్ అధ్యక్షులు సి. అనిల్**

**నియోజకవర్గ రజక లబ్దిదారులకు అవకాశం కల్పించాలి: జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ**

**కోడంగల్, క్రైమ్ మిర్రర్:-** కోడంగల్ పట్టణంలో అధునాతన హంగులతో 300 నుంచి 320 పడకల ఆసుపత్రి , ఫార్మసీ కాలేజీ, గురుకుల పాఠశాలలు , పాలిటెక్నిక్, బీటెక్ కళాశాల ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ అధ్యక్షులు సి. అనీల్ , జిల్లా మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు సి. బాలప్ప రావులపల్లి మాట్లాడుతూ కోడంగల్ పట్టణంలో ఉన్న నూతన ప్రభుత్వ హాస్పిటల్ , హాస్టల్ , గురుకుల పాఠశాలలు , ఫార్మా కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దోబీ పోస్టులు అర్హులైన వారితో తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ బట్టలు ఉతికే కాంట్రాక్టు కూడా రజక వృత్తిదారులకు ఇవ్వాలని వారన్నారు. కోడంగల్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు దోబి పోస్టులు భర్తీ చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన వారైతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు,జిల్లా ఉపాధ్యక్షులు దౌల్తాబాద్ వెంకటప్ప, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లలిత,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు నాగేష్, కోడంగల్ మండల అధ్యక్షులు మొగులప్ప,ఇంఛార్జి మోహన్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు మొగులప్ప, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా నాయకులు ఆంజనేయులు, సంపత్,శ్యామప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ, ఎల్లమ్మ తల్లుల బోనాల వేడుకలు

**పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 23:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకలకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ వార్డు సభ్యులు గిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా స్థానిక ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ మాజీ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు నర్సింహ, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు ప్రజా కవి బిరుదు జాతీయ పురస్కారం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** హైదరాబాద్ లో తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు హైదరాబాదులో ద సిటీ పార్క్ హోటల్ నాంపల్లిలో జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సభలో ఖమ్మం కు చెందిన ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణకు సాహితీ సేవ సామాజిక సేవ వివిధ రంగాలలో సేవలు అందించినందుకుగాను సత్యనారాయణకు ప్రజా కవి బిరుదుతో తెలుగు సంస్కృతి సాహితీ జాతీయ పురస్కారంతో సభలో వ్యవస్థాపకులు చైర్మన్ బ్రహ్మ శ్రీ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందజేసి సత్కరించారు. బుక్కా సత్యనారాయణ గతంలో 15 ప్రపంచ స్థాయి అవార్డులు 24 జాతీయ స్థాయి అవార్డులు 32 రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులచే ప్రపంచ తెలుగు మహాసభలలో పురస్కారాలు, జిల్లా స్థాయిలో గౌరవ జిల్లా కలెక్టర్ జిల్లా న్యాయమూర్తులు ప్రభుత్వ అధికారులు ఇతర సాహితీ సంస్థలు సాహితీవేత్తలచే పురస్కారాలు పొందారు. 2025 మే నెలలో న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ రోడ్లో కేంద్రస్థాయి అధికారులచే డాక్టరేట్ పురస్కారం 2025 లో సుందరయ్య కళానిలయం హైదరాబాదులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి తమిళనాడు మాజీ గవర్నర్ ఇతర ప్రముఖులచే స్వర్ణ నంది పురస్కారం.2026 లో విశాఖపట్నంలో జీవిత సాఫల్య పురస్కారాలు పొందారు. మట్టి మనుషుల మౌనం నివురుగప్పిన నిజం పుస్తకాలు రచించి ప్రచురించారు. సామాజిక సేవలు అన్నదానాలు రక్తదానం పేదలకు దుస్తుల పంపిణీ కోవిడ్ 19 సమయంలో మున్సిపల్ కార్మికులకు జర్నలిస్టులకు పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ కవులకు రచయితలకు పుస్తకాల ముద్రణలో సహాయం అందించుట ఇతర సామాజిక సేవలు అందిస్తున్నారు.సాహితీ క్షేత్రాన్ని సుసంపదం చేసే క్రమంలో తనదైన ముద్రలతో కొనసాగుతూ దీనులను హీనులను అణచివేతకు అన్యాయాన్ని గురవుతున్న ప్రజల పక్షం వహించి పెత్తందారీ విధానాలపై ప్రజాస్వామిక పోకడలపై కలాన్ని ఖడ్గంగా చేసి సాగుతున్న కవి సత్యనారాయణ వయసు శరీరానికి గాని మనసుకు కాదంటూ 66 ఏళ్ల వయసులోనూ ఉత్సాహాన్ని ఉరకలు పెట్టిస్తూ సాగడం గర్వించదగ్గ విషయం. సాహిత్యం అంటే అంతులేని తపన నిరంతర ఆవలింప చేసుకున్న వారు సత్యనారాయణ.సత్యనారాయణ తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ సాధించేంతవరకు పోరాడిన ఘనుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వివిధ జిల్లాలలో జరిగిన సాహిత్య ప్రపంచస్థాయి మహాసభలలో ప్రముఖ సాహితీవేత్తలు జీవి పూర్ణచందు గుత్తికొండ సుబ్బారావు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అప్పటి శాసనమండలి స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ గజల్ శ్రీనివాస్ కొలక నూరి ఇనాక్ చేతుల మీదుగా ఎన్నో పురస్కారాలు పొందియున్నారు. తెలుగు సంస్కృతి సాహితీ సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల సభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ ప్రత్యేకఅతిధులుగా డాక్టర్ దైవజ్ఞ శర్మ డాక్టర్ సూరేపల్లి విజయ్ డాక్టర్ విశ్వనాథ శాస్త్రి ఈ కార్యక్రమమునకు హాజరైనారు.

# డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా, ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామంలోని మనస్వి గార్డెన్స్‌లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి. మోహన్ మాట్లాడుతూ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ఠం చేసి, ప్రజలకు చేరువైన బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమని పి.వి. మోహన్ తెలిపారు. డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించే, అందరినీ కలుపుకుని పనిచేసే నాయకత్వాన్ని పారదర్శకమైన విధానంలో ఎంపిక చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు డా. మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# సరుకు రవాణా రంగంలో సరికొత్త విప్లవం

**ఈజెడ్ మూవ్ సేవల ప్రారంభం**

**డ్రైవర్ల సంక్షేమమే ధ్యేయంగా సరికొత్త యాప్ రూపకల్పన**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** నగరంలో సరుకు రవాణా సేవలను మరింత వేగవంతం, సులభతరం చేసేందుకు ఈజెడ్ మూవ్ సంస్థ సరికొత్త రవాణా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ను సంస్థ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మల్కాజిగిరిలోని జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడంతో పాటు, ప్రధానంగా డ్రైవర్ల సంక్షేమం, వారి ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఈ యాప్‌ను రూపొందించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం డ్రైవర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, పూర్తిస్థాయి కస్టమర్ సేవలు సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.సాంప్రదాయ కమీషన్ పద్ధతులకు స్వస్తి పలుకుతూ, డ్రైవర్ల కోసం అతి తక్కువ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టారు. ప్రతి డ్రైవర్‌కు రూ.5 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. రాత్రి వేళల్లో వచ్చే సర్చార్జ్ మొత్తం ఎలాంటి కోతలు లేకుండా నేరుగా డ్రైవర్‌కే అందుతుంది.అవుట్‌స్టేషన్, రాత్రి ప్రయాణాలకు డ్రైవర్లే స్వయంగా బిడ్డింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీనిపై సంస్థ ఎలాంటి రుసుము వసూలు చేయదు. కస్టమర్ లొకేషన్‌కు 4 నుంచి 10 కి.మీ వెళ్లిన తర్వాత రైడ్ క్యాన్సిల్ అయితే, ఆ డీజిల్ ఖర్చును సంస్థే భరిస్తుంది. టోల్ ఫీజులు, ఇతర పన్నులను నిబంధనల ప్రకారం కస్టమర్లే చెల్లించాల్సి ఉంటుంది. ఈ సంస్థ పూర్తిగా సరుకు రవాణాకు మాత్రమే పరిమితం. టూ-వీలర్స్, 3-వీలర్ గూడ్స్ ఆటోలు, అలాగే 8, 9, 10 అడుగుల భారీ గూడ్స్ వాహనాలు ఇందులో అందుబాటులో ఉంటాయి. ప్యాసింజర్ వాహనాలకు ఇందులో అనుమతి.

# పోలీస్ ఉద్యోగుల మానవత్వానికి నిదర్శనం

**ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే మిన్న**

**అన్నమాటకు నిలువెత్తు నిదర్శనంగా బండలేమూర్ పోలీసు ఉద్యోగులు**

**ఆపదలో అండగా నిలవడమే నిజమైన మానవత్వం**

**మంచాల, క్రైమ్ మిర్రర్ :-** రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పోలీస్ ఉద్యోగులందరూ కలిసి ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ సాయికుమార్ కుటుంబానికి అండగా నిలిచేందుకు 55 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో సాయికుమార్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయాన్ని అందించడం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు. మానవత్వం సోదరుభావంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





## ఆటో, ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రేపు జరిగే రాష్ట్ర బందును జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆటో మరియు రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆగస్టు 24న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో ట్రాన్స్పోర్ట్ రంగ బందును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక వరంగల్ క్రాస్ రోడ్, ఏదిలాపురం తమ్మినేని సుబ్బయ్య భవనంలో కస్తాల ఆంటోనీ అధ్యక్షతన జరిగిన సిఐటియు ఎదులాపురం మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఆటో మరియు ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఆర్థిక, ఉపాధి మరియు సంక్షేమ విషయాల్లో ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, రవాణా రంగ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు చేయాలని, ఆటో మరియు రవాణా రంగ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, టోల్గేట్స్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్స్ తో ఈ బందు జరగబోతుందని ఆయన తెలియజేశారు. ఈ బందులో అన్ని రవాణా రంగ కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఏటుకూరి ప్రసాదరావు, నారాయణ, పుల్లయ్య, పాపా చారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు డివిజన్ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో స్థానిక సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక తమ్మినేని సుబ్బయ్య భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు డివిజన్ వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో మున్సిపాలిటీ వార్డులలో సర్వే నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సర్వే ముఖ్యంగా స్కూల్స్ హెల్త్ సెంటర్స్ మరియు రేషన్ షాపుల్లో చేసినట్లయితే తెలియజేశారు. డివిజన్ వ్యాప్తంగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన తెలియజేశారు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చిన సమస్యలను వెంటనే స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఈ నెల 31 వ తారీఖున జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వనునట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణ, మండల నాయకులు మల్లెబోయిన రాజశేఖర్, ఏటుకూరి ప్రసాద్, కాస్తల యాంటోనీ, పుల్లయ్య, నారాయణ, కుమ్మరి కుంట్ల శ్రీను, వెంకట్రావు, గంగాధర్, పాపాచారి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

**భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్**

**నున్నా రవికుమార్**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కూసుమంచి మండలం కేశవపురం గ్రామంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆహార భద్రత కోసం ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం ద్వారా 2019 నుండి 2031 వరకు ఉచితంగా 5 కేజీలు ఇస్తున్నారు ఇంకా ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు . సొమ్ము కేంద్రానికి ఫోటోలు మివా 1 కేజీ బియ్యం ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు పెట్టడం సరికాదని తెలంగాణ రాష్ట్రం లో 13 సంవత్సరాల తర్వాత ఇచ్చిన రేషన్ కార్డులను సక్రమంగా ఇవ్వకుండా అనేక అక్రమాలకు పాల్పడి అధికార పార్టీ చెప్పిన వాళ్ళకి ఇచ్చి నిజమైన అర్హత ఉన్నటువంటి లబ్ధిదారులకు ఇంకా ఇవ్వలేదుఅని కేంద్రం నుంచి బియ్యం పంపిణీ జరుగుతుంటే కొత్త రేషన్ కార్డులపై వాళ్ళ ఫోటోలు పెట్టుకోవడం డిజిటల్ రేషన్ కార్డుల పేరు మీద వాళ్ళ అనుచరులకు రేషన్ కార్డు ప్రింటింగ్ కాంట్రాక్టు ఓపెన్ చెప్పి రాష్ట్ర ఖజానా నుండి వందల కోట్ల రూపాయలను దోచిపెట్టి ప్రజా సొమ్మును అక్రమంగా దోచిపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని గత ప్రభుత్వం ధరణి పేరుతో దోపిడి చేస్తే ఈ ప్రభుత్వం భూభారతి పేరుతో సామాన్య మధ్యతరగతి వారిని ఇబ్బందులు గురిచేస్తూ 22a జీవో ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూదందాలకు పాల్పడుతున్నాడని అనేకమంది మధ్యతరగతి వారి ఇల్లు ఇళ్ల స్థలాలు మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని దీనికి కారణమైనటువంటి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బెల్లం మురళి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకులు వార్డ్ మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి, కోటి హనుమంతరావు, బద్దం వెంకటరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఎక్స్‌పైరీ సరుకులతో చిన్నారుల ప్రాణాలతో చెలగాటం..!!

- వ్యాపారుల నిర్లక్ష్యం.. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం
- ఎక్స్‌పైరీ సరుకుల విక్రయం.. చర్యలు ఎప్పుడో?
- లాభాలే లక్ష్యమా.. ఆరోగ్యం పట్టదా?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఓ ప్రముఖ కిరాణా దుకాణంలో గడువు ముగిసిన తినుబండారాలు విక్రయిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా చిన్నారులు అధికంగా తినే బిస్కెట్లు, చాక్లెట్లు, స్నాక్స్ తదితర ఆహార ఉత్పత్తులను విక్రయించే సమయంలో వాటి తయారీ తేదీ, గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, కొందరు వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**డేట్ ముగిసినా..అమ్మకాలు మాత్రం ఆగవా?**

పిల్లలు ఇష్టపడే తినుబండారాలు కావడంతో చిన్నారులు వాటిని కొనుగోలు చేసి తినే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి ఉత్పత్తుల గడువు ముగిసిన తర్వాత కూడా విక్రయానికి ఉంచితే వినియోగదారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కొనుగోలు చేసే ప్రతి ఉత్పత్తి గడువు తేదీని పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

**లాభాల కోసం చిన్నారుల ఆరోగ్యంతో ఆటలా?**

వ్యాపారంలో లాభం ఎంత ముఖ్యమో, వినియోగదారుల ఆరోగ్యం అంతకంటే ముఖ్యమని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు వినియోగించే ఆహార పదార్థాల విషయంలో వ్యాపారులు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. గడువు ముగిసిన ఉత్పత్తులను గుర్తించి వెంటనే తొలగించాల్సి ఉండగా, వాటిని విక్రయానికి ఉంచుతున్నారనే ఆరోపణలు నిజమైతే సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

సూరారం గ్రామంలోని కిరాణా దుకాణాల్లో ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఎక్స్‌పైరీ ఉత్పత్తుల విక్రయంపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు స్పందించి వాస్తవాలను నిర్ధారించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. పిల్లల కోసం బిస్కెట్లు, చాక్లెట్లు, స్నాక్స్, ప్యాకేజ్డ్ ఫుడ్ తదితర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా తయారీ తేదీ, గడువు తేదీ, ప్యాకెట్ సీల్ తదితర వివరాలను పరిశీలించాలని సూచిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించే లేదా గడువు ముగిసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత వ్యాపారులు, అధికారులు, వినియోగదారులందరిపైనా ఉంది. గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయం నిజమేనా? అన్న అంశంపై అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.



# కురుమ యువ చైతన్య సమితి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:-** కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటీ మరియు యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. వలిగొండ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో సభ్యులుగా బుగ్గ కృష్ణ కురుమ- అధ్యక్షులు, రేగు శ్రీధర్ కురుమ- ప్రధాన కార్యదర్శి, మోటె కార్తీక్ కురుమ- వర్కింగ్ ప్రెసిడెంట్, బర్ల వెంకన్న కురుమ- ఉపాధ్యక్షులు, మైల శ్రీశైలం కురుమ- ఉపాధ్యక్షులు, కొండే శ్రీధర్ కురుమ- ఉపాధ్యక్షులు చేగూరి మత్స్యగిరి కురుమ- ఉపాధ్యక్షులు, కొడే సురేష్ కురుమ- కోశాధికారి, కౌడె రాము కురుమ- ప్రచార కార్యదర్శి, బుగ్గ మధు కురుమ- ప్రచార కార్యదర్శి, ఎమ్మె వెంకటేశం కురుమ- కార్యదర్శి, చేగురి శశి కుమార్ కురుమ- కార్యదర్శి, ఎగ్గే నరేష్ కురుమ- కార్యదర్శి, మంగ భరత్ కురుమ- సహాయ కార్యదర్శి, బుడిగే కన్ని కురుమ- సహాయ కార్యదర్శి, బుగ్గ సందీప్ కురుమ- కార్యవర్గ సభ్యులు, బందారు శివాజీ కురుమ- కార్యవర్గ సభ్యులు, ఈశ్వర్ కురుమ- కార్యవర్గ సభ్యులు. అలాగే కమిటీ గౌరవాధ్యక్షులుగా మోటే లింగస్వామి కురుమ మరియు బుగ్గ సత్యనారాయణ కురుమ, గౌరవ సలహాదారులుగా జూకంటి వెంకటేశం కురుమ మరియు కొండె నరసింహ కురుమను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ, గౌరవ అధ్యక్షులు చిర్ర చందు కురుమ, రాష్ట్ర కన్వీనర్ కొండే శ్రీకాంత్ కురుమ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె రవి కురుమ, రాష్ట్ర గౌరవ సలహాదారులు చేగురి కుమార్ కురుమ, జిల్లా ఇన్చార్జ్- కెమిడి ఉపేందర్ కురుమ, రాష్ట్ర కోశాధికారి-



రావుల ఐలయ్య కురుమ, ఎల్బినగర్ నియోజకవర్గ అధ్యక్షుడు- కాల్నే మల్లేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్- బాలం శ్రీనివాస్ కురుమ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి- బందారు శ్రీశైలం కురుమ, జిల్లా నాయకులు కంకల కిష్టయ్య కురుమ, దయ్యాల శ్రీశైలం కురుమ, పిఏసిఎస్ డైరెక్టర్ బుగ్గ బీరప్ప కురుమ, నాతల్లగూడెం గ్రామ సర్పంచ్ మోటే జంగమ్మ- లింగస్వామి కురుమ, మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం కురుమ, వలిగొండ పట్టణ ఉపసర్పంచ్ మలుగ మాధవి కురుమ, నాతల్లగూడెం ఉపసర్పంచ్ కాశే హేమలత- పరమేష్ కురుమ, కేవైసిఎస్ వలిగొండ పట్టణ అధ్యక్షులు కౌడె కృష్ణ కురుమ, వార్డు మెంబర్లు నారి లింగస్వామి కురుమ సిరిపురం గ్రామ కుల బంధువులు మరియు కురుమ యువత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాలి

**అమరవీరుల రక్తంతో ఏర్పడిన జెండా ఎర్రజెండా**

**త్యాగాల వారసత్వం కమ్యూనిస్టులదే**

**భగత్ సింగ్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో యువత పాల్గొనాలి**

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అమరవీరుల రక్తంతో ఏర్పడిన కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక బోసు బొమ్మ సెంటర్ ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో జరుగుతున్న సిపిఎం పార్టీ త్రీ టౌన్ రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు క్లాసు భారత్ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నిర్మాణం ప్రణాళిక పని పద్ధతులు అనే సబ్జెక్టుపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్ రావు బోధించారు రెండో రోజు క్లాసులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బందారు వీరబాబు గారు వ్యవహరించారు క్లాసు ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి గర్వించదగిన చరిత్ర ఉందని స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మిక వర్గ సమరశీల పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్ట్ పార్టీ అని కొనియాడారు బ్రిటిష్ వారి కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక ఆటుపోట్లు నిర్బంధాలు జైలు జీవితం గడిపిన చరిత్ర కమ్యూనిస్టుల అని కొనియాడారు దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గట్టిగా పోరాడింది నినాదించింది కమ్యూనిస్టులే అని భూస్వాములకి దోపిడి వ్యవస్థకి జమీందారులకు జాగీర్దార్ల పాలనకి వ్యతిరేకంగా రైతులని కార్మికులను సమీకరించి పోరాడింది కమ్యూనిస్టులే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో ఎంతో మంది అమరవీరులు అసువులు బాసింది కమ్యూనిస్టులే అని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ది ఈ సందర్భంగా చెప్పారు స్వాతంత్ర ఉద్యమ కాలం నుంచి నేటి వారికి ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై గట్టిగా పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు ఇంత ఘనమైన కమ్యూనిస్టు త్యాగాల చరిత్రని యువతరానికి తెలియకుండా పాలకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు నేడు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రని యువత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. సాయంత్రం రెండో క్లాసు పార్టీ భవిష్యత్ కర్తవ్యాలు పని విధానం క్లాస్ పైన సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు బోధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం 320 ప్రాంతాల్లో ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా సిపిఐ పార్టీ ముందు వరసనా ఉండి పోరాడుతుందని అదేవిధంగా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కూడా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ క్లాసుల్లో సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు పత్తిపాక నాగ సులోచన , 31 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యర్రా గోపి 35వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్ కే హిమాం,త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే సైదులు, శీల వీరబాబు, యర్రా మల్లికార్జున్, తోపాటు త్రీ టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి 300 మంది పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు




---

# కెపిహెచ్ బి లో బిసి నాయకుల సమావేశం

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**



**కూకట్ పల్లి, ఆగస్టు 23 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని స్థానిక బిసి నాయకులు కేపీహెచ్ బి కాలనీ లో శనివారం సాయంత్రం నిర్వహించారు. కేపీహెచ్ బి కాలనీ ఏడవ ఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో నిర్వహించిన ఈ సమావేశానికి యు శివప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలు అంశాలపై చర్చించారు. బిసి వృద్ధుల వృద్ధాశ్రమం కోసం వేయి గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, అందులో శుభకార్యాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదల కోసం ప్రభుత్వ పథకాలను అర్హులైన బీసీలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారని, త్వరలో నిర్ణయం తీసుకొని ప్రకటిస్తామని తెలిపారు.

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**

నూతన కమిటీఅధ్యక్షులుగా అంజిబాబు, ప్రధాన కార్యదర్శి గా యు.శివప్రసాదు ఉపాధ్యక్షులుగా వై రాజు, శ్యామ్ సుందర్, సంయుక్త కార్యదర్శి గా కే.నర్సింగరావు, కే రోహిత్ కుమార్, కార్య నిర్వాహక కార్యదర్శి గా శ్రీ ధర్ చారి, గౌరవ అధ్యక్షులుగా స్వామి గౌడ్, సలహాదారులుగా విద్యా వెంకట్, ఎం. హేమ సుందర్, కోశాదికారిగా విద్య అశోక్ ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా సాంబయ్య, వెంకటరమణ, శరత్ బాబు, పాండురంగాచారి, బుచ్చయ్య,వీరాస్వామి, శ్రీనివాస్, దశరథ్ కుమార్, కనకరాజు, సుధాకర్, ఫణిబాబు, యుగంధర్, బ్రహ్మ నందము, యం.వి. ఫణిబాబు, వెంకటయ్యలు ఉన్నారు.

---

# అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన తుప్పుడు రవి గత ఎంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉండి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకునే సదుపాయం కూడా కల్పించిందని, రాజు ఆరోగ్యశ్రీ ప్రతి కుటుంబానికి 5 లక్షల నుంచి పది లక్షల వరకు చేయడం జరిగిందని వారు సూచించారు. ఈ సదుపాయాన్ని ప్రతి పేదవాళ్లు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డే చిన్న వెంకటయ్య, మాజీ సర్పంచ్ గొలుసు అని బాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు నీల రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నచేటి ఆనందు, ఎముకంటి జగన్, పసుల మధు గౌడ్, బర్ల నర్సింలు గౌడ్, పోటి శ్రీనివాస్, ధ్యానమోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.